# ఎమర్జెన్సీ ల్యాండింగ్ అదనపు భూసేకరణ పరిశీలన పై కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేస్ శాఖామాత్యులు, నితిన్ గడ్కరిని ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలసి అత్యవసర పరిస్థితులలో విమానాల దిగుటకు ప్రకాశం జిల్లా, శింగరాయకొండ వద్ద ఎమర్జెన్సీ లాండింగ్ గతంలో ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రస్తుతం, సదరు ఎమర్జెన్సీ లాండింగునకు ఇరువైపుల మరికొంత భూమిని సేకరించుటకు కేంద్ర రోడ్డు రవాణ మరియు హైవేస్ శాఖవారు చేసిన ప్రతిపాదనలపై అచ్చటి శింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు, కలికివాయి, కనుమల్ల పరిసర గ్రామాల ప్రజలు, స్థానిక నివాసులు మరియు స్థలాలు భూములు కలవారు ప్రతుత భూసేకరణ వలన వారి స్థానిక నివాసాలకు, వ్యవసాయ కార్యకలాపాలకు మరియు రోజువారి పనులకు ఎన్నో ఇబ్బందులు అంతరాయాలు కలుగునని మరియు ఈ విషయంపై స్థానికంగా విస్తుత సంప్రతింపులు మరియు అంచనా అవసరమున్నదని, కనుక సదరు విషయాన్ని తిరిగి పరిశీలించవలసినదిగా కోరినారు.మోలిక సదుపాయాల అభివృద్ధి మరియు విమానయాన భద్రత జాతీయ అత్యున్నత ప్రాదాన్యతలతోపాటు, స్థానిక ఇబ్బందులను కూడా దృష్టిలో వుంచుకొని వారి విజ్ఞప్తిని పరిశీలించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోనవలసినదిగా ఎఇఎం ఇ నితిన్ గడ్కరి ఎఇఎం ఇని ఎఇఎం ఇ మాగుంట శ్రీనివాసులురెడ్డిగారు లేఖ ద్వారా కోరినారు. దానికి మంత్రిగారు సానుకూలంగా స్పందించి ప్రత్యేక బృందాన్ని పంపి తగు చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

## రాజీవ్ గృహకల్ప సమీపంలో పలు వార్డులలో పర్యటించిన కమిషనర్



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కే వెంకటేశ్వరరావు 9వ డివిజన్ లోని రాజీవ్ గృహ కల్ప 4, 5 మరియు 6 లైన్లలో నగరపాలక సంస్థ అధికారులు, మరియు స్థానిక డివిజన్ప నాయకులతో కలిసి పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా, కమీషనర్ అక్కడి ప్రజలతో మాట్లాడి వారు. ఎదుర్కొంటున్న సమస్యలు ఐన సైడ్ కాలువలు మరియు రోడ్ల గురించి తెలుసుకొన్నారు. అలానే అక్కడ ఇండ్లకు ప్రతిరోజూ చెత్త సేకరణకు సానిటరీ వర్కర్స్ వస్తున్నారో లేదో అని కమీషనర్ అడిగి తెలుసుకొన్నారు. తరువాత అక్కడి ప్రజలతో కలిసి 4 వ లైన్ లో ఉన్న పార్క్ ని పరిశీలించి, వాటిలో పాడైపోయిన ఆట వస్తువులను వెంటనే మరమ్మత్తు చేయించవలసినిదిగా ఎఇ ఎఇఎం ఇకి ఆదేశాలు ఇచ్చారు. అలానే ప్రజలకోసం పార్కులో జిమ్ ను ఏర్పాటు చేయుటకు అంచనాలు రూపొందించాలి అని ఎఇ ఎఇఎం ఇకి తెలిపారు. అలానే అక్కడ కాలువల కోసం వెంటనే అంచనాలు తయారు చేపించవలసిందిగా ఎఇఎం ఇ ఎఇఎం ఇకి సూచించారు. అలానే రాజీవ్ గృహ కల్ప 1 నుంచి 6 వ లైన్లకు కనెక్టివిటీ కోసం క్వారీ రబ్బిష్ రోడ్ కోసం అంచనాలు తయారు చేయాలి అని చెప్పారు. అలానే 5 వ లైన్లో పర్యటించి అక్కడ కాలువలు కోసం మరియు క్వారీ రబ్బిష్ రోడ్ కోసం అంచనాలు తయారు చేయాలి అని చెప్పారు. 6 వ లైన్లో పార్క్ ని పరిశీలించి అక్కడ ప్రజల కోసం పార్కులోపల గ్రీనరీ ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయాలి అని అలానే పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులను మరమత్తు చేపించవలసిందిగా ఆదేశాలు జారీ చేసారు.ఈ పర్యటనలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కే. వెంకటేశారరావు ఎఇఎం ఇతో పాటు, ఎఇఎం ఇ ఐసయ్య , 9 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు, ఎంహెచ్ఓ వైష్ణవి , శీశీ పిచ్చయ్య , ఎఇ అంజిరెడ్డి , సిఐటియు నాయకులూ చీకటి శ్రీనివాసరావు మరియు ఇతర నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్‌కు స్థల పరిశీలన



**కొత్తపట్నం మార్చ్ 12. ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తపట్నం రెవెన్యూ కార్యాలయం ఎదురు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసెఫ్ తెలిపారు. గురువారం ఉదయం తమ సిబ్బందితో స్థలాన్ని పరిశీలించారు ఇప్పటివరకు దీనికి 50 లక్షలు రూపాయలు మంజూరయ్యాయి అన్నారు రెండు రోజుల్లోనే పనులు చేపడతామని తెలిపారు రోడ్డు నుండి కనీసం ఐదు అడుగులు ఎత్తు లేపి ఒకవైపు రివిట్మెంట్ వేస్తామన్నారు. ఈ నిధులతో చిల్డ్రన్స్ పార్క్ జిమ్ తో పాటు ఈ వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపడతామన్నారు రెండవ దశలో నిధులు మంజూరు అయితే పూర్తిస్థాయిలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. దాదాపు అరకిలో మేటర్ మేర ఈ వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నాగరాజు సిబ్బంది టిడిపి నాయకులు గేనం సుబ్బారావు మండల టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి,రామచంద్ర గౌడ్ కొత్తపట్నం గ్రామ టిడిపి అధ్యక్షులు సింగిరి శ్రీనివాసరావు, పురిని లక్ష్మణ్ రెడ్డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్

**- ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ గంగాడ సుజాత**



**ఒంగోలు, ప్రభాతవార్త**

మై భారత్ సహకారంతో నిర్వహ పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ప్రతిభ కనబరచిన విద్యార్థులు ఎంపిఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై విద్యార్థులు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు కళాశాలల నుంచి దాదాపు 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుతం యువత సెల్ ఫోన్లకు బానిసలుగా మారారని, దాన్ని పక్కన పెడితే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. అంతేకాకుండా ప్రతి విషయాన్ని ఛాలెంజ్ గా తీసుకోవాలని, ఇలాంటి కార్యక్రమాలు పాల్గొని చదువుతో పాటు సమాజం గురించి తెలుసుకోవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని, వేదికను ఇచ్చిన క్విస్ యాజమాన్యానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిని క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు... ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం నిర్వహించేందుకు క్విస్ కళాశాలను ఎంపిక చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తమ కళాశాల అద్భుతమైన విద్యను అందిచడంతో పాటుగా ఇలాంటి అనేక కార్యక్రమాలను చేయడంలో ఎప్పుడూ ముందు ఉంటుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన యూత్ పార్లమెంట్ ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించారు. యూత్ పార్లమెంట్ లో పాల్గొన్న విద్యార్థులు“50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు”, వికసిత భారత్ గురించి అనేక విషయాలు పంచుకున్నారు. వారిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు మై భారత్ ప్రకాశం యూత్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, స్టూడెంట్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు, ఎన్ ఎస్ ఎస్ పీవో వేణుగోపాల్, మై భారత్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు

## టిడిపి కార్యాలయానికి స్థల పరిశీలన చేసిన జెసి



**కొండేపి మార్చి 12, ప్రభాతవార్త**

కొండేపిలోని టంగుటూరు రోడ్డు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రక్కన ఉన్నటువంటి సర్వే నెంబర్ 136 లో గల కళ్యాణ మండపానికి కేటాయించిన ప్రభుత్వ భూమిని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కేటాయించే నిమిత్తం ఆయా స్థలాన్ని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి గురువారం పరిశీలించారు ఆ స్థలమును గతంలో కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు దామచర్ల ఆంజనేయులు ఎండోమెంట్ ద్వారా కొనుగోలు చేసి గురుకుల పాఠశాలకు దానంగా అందించారు మరి కొంత స్థలాన్ని కళ్యాణ మండపం కొరకు తిరుపతి దేవస్థానం వారికి కేటాయించడం జరిగింది అందులో 50 సెంట్లు భూమిని పార్టీ కార్యాలయా నీకి ప్రతిపాదనలు తయారు చేయాలని కొండపి తాసిల్దార్ శీలం శ్రీనివాసరావుకి జెసి ఆదేశాలు జారీ చేశారు అనంతరం గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు .

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## పోలీసులు స్పెషల్ డ్రైవ్





**ఒంగోలు, ప్రభాతవార్త**

తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగమూరు డొంక రోడ్‌లో ఎస్ఐ చౌడయ్య ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా అధిక శబ్దం చేస్తున్న బుల్లెట్ బండ్లను ఆపి,పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పట్టణ డీఎస్పీ మరియు తాలూకా సీఐ సూచనలతో తాలూకా పరిధిలో ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. అధిక శబ్దం చేసే వాహనాలతో రోడ్లపైకి వస్తే బండ్లను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.అలాగే,రోడ్లపై అతివేగంగా వాహనాలు నడుపుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఈ స్పెషల్ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా కార్యాలయంలో ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





- ఉత్సాహంగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- పోరాటం నుంచి పుట్టిన శక్తి వైఎస్సార్‌సీపీ
- డాక్టర్ బూచేపల్లి
- జనం కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ
- జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

**ఒంగోలు, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఒంగోలులోని వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు వైఎస్సార్‌సీపీ నగర ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య, బన్నిలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా బూచేపల్లితో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి 16కేజీల భారీ కేక్‌ను కట్ చేసి ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పోరాటం నుంచి పుట్టిన శక్తి వైఎస్సార్‌సీపీ అని అన్నారు. రాజన్న ఆశయ సాధనలో ఎన్ని అడ్డంకులు ఎదురైన వెనుకడుగు వేయకుండా ప్రజల నమ్మకంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం పోరాడుతుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తై 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి మీద ప్రజలకున్న నమ్మకమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ రోజు జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో కనిపిస్తున్న ఆదరణ చూస్తుంటే రాష్ట్ర ప్రజలకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మీద ఉన్న ప్రేమ, జగన్‌మోహన్‌రెడ్డి మీద ఉన్న నమ్మకం ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. రుణ మాఫీ, ఫీజు రియింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 సర్వీసులు ఇలా ఎన్నో పథకాలు అమలు చేసి ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆయన అన్నారు. రాజశేఖర్‌రెడ్డి పాలన అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, ముఖ్యమంత్రులలో రాజశేఖర్‌రెడ్డి ఒక రోల్డ్‌మోడల్‌గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి పాలన కొనసాగించే దిశగా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల ప్రజలకు సుభిక్ష పాలన అందించారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి కార్పొరేట్ వ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో రెండేళ్ల కాలం కోవిడ్ ఉన్నప్పటికి ప్రజలకు అద్భుతమైన పాలన అందించారని తెలిపారు. నాడు- నేడు ద్వారా పాఠశాలల్లో, తరగతి గదుల్లో విద్యార్థులకు డ్యూయల్ డెస్కులు, గ్రీన్ ఛాట్ బోర్డులు, ఫ్యాన్‌లు, ఆర్ఓ మినరల్ వాటర్, వాష్‌రూమ్స్ వంటి వసతులను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా నాడు- నేడు తీసుకువచ్చి వైద్య సేవలను మెరుగుపరిచారని బూచేపల్లి గుర్తు చేశారు. జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జనం కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ పార్టీ అని ఆమె పేర్కొన్నారు. జగన్ పాలనలో అర్బన్ హెల్త్ సెంటర్లు, విలేజ్ క్లీనిక్, గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను తీసుకువచ్చి వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఆమె కొనియాడారు. 66 లక్షల మందికి పెన్షన్లు అందించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు బాసటగా నిలిచారన్నారు. గత ఐదు సంవత్సరాలు ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పాలన అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. చంద్రబాబు ఎన్నేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికి ప్రజలకు మంచి చేశామనే భావన కలిగేలా ఒక మంచి పథకం కూడా తీసుకురాలేదన్నారు. కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్నికలు వచ్చిన వరకు ఎత్తిన పార్టీ జెండాను దించేది లేదన్నారు. పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి ఈ రోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకటే చెప్తున్నారు. పది సంవత్సరాలు కష్టాలు చూశాం, కూటమి ప్రభుత్వంలో కూడా మరో మూడు సంవత్సరాలు కష్టాలు చూస్తాం. ఆ తరువాత రాబోయేది జగనన్న పాలన అనే భావన ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ఈ రోజు రాష్ట్రానికి మంచి జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్న ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో కనిపిస్తుందన్నారు. మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయడం జరుగుతుందన్నారు. ఒంగోలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి పాలన కొనసాగించే దిశగా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల ప్రజలకు సుభిక్ష పాలన అందించారని ఆయన కొనియాడారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రం స్వర్ణ యుగంగా మారిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశారన్నారు. మరలా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే.ఆదెన్న, రాష్ట్ర కోశాధికారి బొట్ల రామారావు, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, బన్ని, ఒంగోలు వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కటారి శంకర్‌తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అండ..

- గాడితప్పిన ప్లానింగ్ విభాగం
- తెరచిచూస్తే తప్పులెన్నో దస్త్రాల్లోని వివరాల ఆధారంగా అనిశా పరిశీలన

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగర సంస్థ, పట్టణ ప్రణాళిక విభాగంలో అనిశా సోదాలు ఎన్ని సార్లు సోదాలు జరుగుతున్నా అక్కడి పరిస్థితుల్లో మార్పు రాని వైనం తీవ్ర చర్చనీయాంశమైంది. ఏళ్లుగా పాతుకు పోయిన కొందరు సిబ్బంది రాజకీయ అండదండలతో ప్రతి పనికి రేటు కట్టి మరి వసూళ్ల చేయడం రికార్డు రూమ్‌లోని ఓ ఉద్యోగి డబ్బులిస్తే దస్త్రం బయటకు తీయని వైనం. కొందరు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్, టీపీఎస్‌లు, ప్లానింగ్ సెక్రటరీలు, రోజువారి సొంత లాభంపైనే తిరగడం, తదితరవి అన్ని మరోసారి తెరపైకి వచ్చాయి. మరో మంగళవారం అంతా కార్యాలయంలో విచారించిన అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్న దస్త్రాల ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన జరపడం గమనార్హం. పట్టణ ప్రణాళిక విభాగంపై అవినీతి నిరోధక శాఖకు ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తగా రాష్ట్ర వ్యాప్త తనిఖీల్లో భాగంగా అనిశా సీఐలు ఇతర అధికారులు మంగళవారం అర్ధరాత్రి వరకు సిబ్బందిని విచారించడం, కొన్ని దస్త్రాలు స్వాధీనం చేసుకోవడం తెలిసిందే. వాటికి కొనసాగింపుగా బుధవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను వెంట పెట్టుకుని క్షేత్ర స్థాయిలో పర్యటించారు. నగర పాలక సంస్థల పరిధిలోని అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు బిల్డింగ్ పినలైజేషన్(బీపీఎస్) స్కిమ్‌కు అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు లేఅవుట్ రెగ్యులేషన్(ఎల్ఎస్ఆర్)స్కిమ్ అమల్లో ఉంది. ఒంగోలు నగరంలో 5వేల మందికి పైగా బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరి నుంచి నిర్ణీత రుసుం జమ చేసుకుని దరఖాస్తులను అధికారులు పరిష్కరించాల్సి ఉంది. దీంతో ఇటు కార్పొరేషన్‌కు, అటు ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూర్చే అవకాశం ఉంది. నగర పాలక సంస్థలో సుమారు 2 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. బుధవారం ఉదయం కల్లా కార్యాలయానికి వచ్చి బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లతో పాటు ఇత భవన నిర్మాణ అనుమతులు, దస్త్రాలు అధికారుల లాగిన్‌లను తనిఖీ చేశారు. మొత్తం 9 మంది ఎల్‌టీపీలను కార్యాలయానికి పిలిపించి వివరాలు సేకరించారు. ఒక టీపీఎస్ నెంబర్‌కు బయట వ్యక్తుల నుంచి లక్షల్లో ఫోన్‌పే జరిగినట్లు సమాచారం. అవి ఎక్కడి నుంచి ఎవరు ఎందుకు పంపారన్న దానిపై ఆరా తీస్తున్నారు. అనధికారికంగా డబ్బులు బదిలీలు జరిగిన అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నారు. పట్టణాలు రోజు రోజుకు విస్తరిస్తున్నాయి. కొత్త భవనాలు ఎన్నో నిర్మాణం అవుతున్నాయి. అవన్నీ క్రమ పద్ధతిలో నిబంధనల ప్రకారం జరిగితే ప్రజా జీవనం శాంతిగా సాగుతుంది. ఇందులో అత్యంత కీలకమైన పట్టణ ప్రణాళిక విభాగం కాసుల వేటకే పరిమితమైంది. అక్రమాలు హెచ్చుమీరుతున్న కళ్లు మూసుకుంటుంది. అవినీతి కూపంగా మారిన పట్టణ ప్రణాళిక విభాగంపై అవినీతి నిరోధక శాఖ కన్ను పడింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అనిశా బృందాలు మంగళ, బుధవారాల్లో మెరుపు దాడులతో ఈ విభాగంలో గుబులుపుట్టుకుంది. దాడులకు ప్రణాళిక విభాగంలోని చాలా మంది సిబ్బంది, అధికారులు కార్యాలయానికి రావడం ఇష్టపడలేదు. జిల్లాలోని పురపాలకల్లో ప్రణాళిక విభాగాలు లోపాల పుట్టగా తయారయ్యాయి.

## ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం

**ఉలవపాడు, మార్చి 12, ప్రభాతవార్త**

క్తందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ పర్యవేక్షణలో వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవం ఉలవపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీఅధ్యక్షుడు నన్నం పోతురాజు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి, జిల్లా నాయకులు వేమూరి వెంకటేశ్వర్లు, జమ్ము మాధవ, వెలిచెర్ల చంద్రశేఖర్, షేక్ సంధాని మండల వైస్ ఎంపీపీ మరియు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఫజల్, యువజన విభాగ అధ్యక్షుడు మద్దసాని నవీన్, ఐ.టి వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర్ నాథ్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సయ్యద్ సుల్తాన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, ఉలవపాడు ఎంపీటీసీ సభ్యులు రాధామాధవి, మండల యువజన అధ్యక్షుడు అమ్మనబ్రోలు వెంగళరావు, బి.సి.సెల్ అధ్యక్షులు కె.సురేష్, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ దస్తగిరి, మండల యస్.సి సెల్ అధ్యక్షులు రాయపాటి శివ మరియుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# డబ్బా నీటిలో.. మంచి ఎంత..?

- ప్రమాణాలకు యధేచ్చగా తిలోదకాలు



**ఒంగోలు, ప్రభాతవార్త**

నగర పాలక సంస్థ, మున్సిపాలిటీ సరఫరా చేసే మంచి నీళ్లపై అపనమ్మకం, శుద్ధ జలమే తాగాలనే తాపత్రయం, ఆరోగ్యంపై శ్రద్ధాశక్తులు వెరసి పట్టణం మొదలు పల్లె వరకు ఇంటింటా ఊరూరా ఎక్కడ చూసిన డబ్బా నీళ్ల సర్వ సాధారణం అయ్యాయి.ఇంతకి ఇవి సురక్షితమేనా, మనమంతా భావిస్తున్నట్లు మంచినీళ్లేనా అన్న ప్రశ్న వేసుకుంటే మాత్రం భయమేస్తుంది. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు సరఫరా చేస్తున్న నీటిని తాగేందుకు వినియోగిస్తున్న వారు 20 శాతమే. మిగిలిన 80 శాతం మందిలో అత్యధికులు క్యాన్ నీటిని వాడుతున్నారు. కాగా ఈ కేంద్రాల్లో అనుమతి ఉన్నవి కేవలం వేళ్ల మీద నాలుగైదు మాత్రమే. ఐదుగురు సభ్యులు ఉన్న ప్రతి కుటుంబం డబ్బా నీళ్ల కోసం నెలకు కనీసం రూ.450 వరకు ఖర్చు పెడుతుంది. ఈ ప్రకారం జిల్లాలోని సుమారు 7లక్షల కుటుంబాలు ఉండగా నెలకు 25కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని అంచనా. ఎక్కడో ఓ చోట బోరు వేయడం, నీళ్ల భాగా పడితే 2.5 లక్షల నుంచి రూ.5లక్షలు ఖర్చు పెట్టి నీటి శుద్ధి కేంద్రం పెట్టేయడం, ఆపై వ్యాపారం చేయడం జిల్లాల్లో కనిపించే దారుణం. ఎలాంటి ప్రమాణాలు పాటించని నీటి క్యాన్‌లలో నింపి అమ్మేస్తున్నారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లాలో 1500లకు పైగా అనుమతి లేని నీటి శుద్ధి ప్లాంట్ల నుంచి ఈ తరహా నీరు సరఫరా అవుతుండడమే ఇందుకు నిదర్శనం. అమాయక ప్రజలు వాటిని తాగి రోగాలు భారిన పడుతున్నారన్నది చేదువాస్తవం.

## యుటిఎఫ్ మండల సమావేశం ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం

- ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్




**జె. పంగులూరు మార్చ్ 12 ప్రభాతవార్త**

ప్రభుత్వ బడులలో మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉత్తమ ఉపాధ్యాయుల శిక్షణలో అన్ని సదుపాయాలతో నిర్మితమైన పాఠశాల లోనే బంగారు భవిష్యత్తుకు పునాదులు ఉంటాయని ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్ అన్నారు. మండలం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుల బి.రవిచంద్ర అధ్యక్షతన పంగులూరు కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్. దుర్గాప్రసాద్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులంతే నాలుగు గోడలు, నల్లబల్ల, శుద్ధముక్క మాత్రమే కాదు పిల్లల భవిష్యత్తును బాధ్యతాయుతంగా తీర్చిదిద్దే అక్షరాలయం మని, మీరుమేము అందరమూ చదివిన ప్రభుత్వ బడి అదే మన ఊరి బడి అని, పెద్దలను గౌరవించవలెను, అబద్దమాడరాదు, సత్యమునే పలకవలెను, దొంగతనం చేయరాదు, జీవుల ఎడల దయ కలిగి ఉండాలి, అంటూ ఎన్నో నైతిక విలువలు నేర్పింది మనబడి ఇదేని, మంచి, చెడుల జ్ఞానం, జయాపజయాలను ఒకేలా చూసే దృఢ సంకల్పం అలవర్చింది ఈబబడే కదా అన్నారు. కులం, మతం, ధనిక, పేద తేడా లేని మానవత్వపు ఆలోచనలకు పునాది పడింది ఈ బడిలోనే కదా, ప్రకృతిని ప్రేమిస్తూ ఎదిగినా కొద్ది ఒదిగి ఉండమని, మానవత్వాన్ని నేర్పింది ఈ బడే అదే మన ఊరి బడి అని, గాంధీ నెహ్రూ అంబేద్కర్ అబ్దుల్ కలాం వంటి ప్రపంచం గర్వించదగ్గ మేధావులందరూ చదివింది ఈ బడులోనే అన్న విషయం మరువరాదన్నారు. నాడు సదుపాయాలు ఉన్నా లేకున్నా అందరం ప్రభుత్వ బడిలోనే చదువుకున్నాం మని, అన్నదమ్ముల్లాగా మెలిగి,గతం కంటే ప్రభుత్వ బడి నేడు బాగా అభివృద్ధి చెందాయని, పాఠాలు అర్థమయ్యే రీతిలో సాంకేతిక విజ్ఞానంతో కూడిన బోధన, చిన్నతనం నుండి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా సాధన, ఉచిత విద్యతో పాటు యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్, బూట్లు, మధ్యన భోజనం, అందమైన తరగతి గదులు ఆట స్థలం పరిశుభ్రమైన వాతావరణంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు మనబడిని. మీ బిడ్డలను తమ బిడ్డలగా భావిస్తూ అమ్మ ప్రేమ, నాన్న భరోసా ఇవ్వగలిగే ఉపాధ్యాయుల సాన్నిధ్యంలో ఇక్కడ చదివిన పిల్లలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా మార్చే సరదా అవకాశం ప్రభుత్వ బడిలోనే సాధ్యపడుతుందన్నారు. మీ పిల్లలకి తెలుగు ఇంగ్లీషులో నాలుగు అక్షరాలు మంచి నెరవేదిక నేర్పిస్తాం జీవితంలో ఎలాంటి ఆటుపోట్లు ఎదురైనా ధైర్యంగా తట్టుకోగలిగిన మరో ధైర్యాన్ని అందిస్తామని, పిల్లల బంగారు భవిష్యత్తుకు మంచి బాటలు వేద్దాంమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యవర్గా సభ్యులు పాల్గొన్నారు.

6_6.qxd 3/13/2026 12:57 AM Page 1



# విధవరాళ్లకు సహాయం చేస్తే పుణ్యం

**- దిక్కులేని అనాధలను ఆదరిస్తే దేవునికి దగ్గరైనట్లే - షేక్ షేక్షావలి**





**పెద్దదోర్నాల, మార్చి 12, ప్రభాతవార్త**

దోర్నాల ప్రాంతంలో మానవత్వాన్ని చాటుతూ సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి విధవరాళ్లు నిరుపేదలకు సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గురువారం సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతి ఏడాది రంజాన్ నెలలో పేదలకు వితంతువులకు ఆర్థిక సహాయం,చీరలు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీ. ఆ క్రమంలో భాగంగా గురువారం షేక్ షేక్షావలి 15 మంది విధవరాళ్లకు, పేద మహిళలకు సరుకులు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ షేక్షావలి మాట్లాడుతూ విధవరాళ్లకు సహాయం చేస్తే పుణ్యం లభిస్తుందని, దిక్కులేని అనాధలను ఆదరిస్తే దేవునికి దగ్గరైనట్లేనని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఉన్న బలహీన వర్గాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అనిఅన్నారు.భర్తను కోల్పోయి ఇబ్బందులను ఎదుర్కొంటున్న విధవరాళ్లకు తోడుగా నిలబడడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. దిక్కు లేని అనాధలను ఆదరించడం ద్వారా దేవుని ఆశీస్సులు పొందవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు షేక్షావలి సేవా భావాన్ని అభినందించారు. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణ కలిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారి బృంద సభ్యులు షేక్ మాబు, ఇబ్రహీం, దాసు,మౌలాలి, మున్నా,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాలే వైసీపీ అజెండా - గుంటక



**వెలిగండ్ల, మార్చి 12, ప్రభాతవార్త**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ఎడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వెలిగండ్లలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని పేద ప్రజలకు అందించేందుకు ఎంచుకున్న అన్ని కార్యక్రమాలను ఎటువంటి ఆటంకం లేకుండా ముందుకు తీసుకెళ్లడమే అజెండాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాగిరెడ్డి, సర్పంచ్ సురేష్, ఆవుల తిరుపతిరెడ్డి, కసిరెడ్డి శ్రీను, ఆవుల నారాయణరెడ్డి, సోమయ్య, ఎలిక నారాయణ, శేఖర్‌రెడ్డి, కుప్పనబోయిన వెంకట రామయ్య, కాకర్ల వెంకటేశ్వర్లు సర్పంచ్ ఎలిక నరేంద్ర యాదవ్, కో ఆప్షన్ సభ్యులు హమీద్, గాలి వెంకటేశ్వర్‌రెడ్డి, పెరుగు తిరుపాలు,గోనా జేమ్స్, తాతపూడి నాని, గంజి రవీంద్ర,నారాయణస్వామి, తమ్మినేనిపల్లి శివరామిరెడ్డి, అయినకోట రంగయ్య, బాలస్వామి, కమల్, కొండలు, శివ, గురు ప్రసాద్, జుటికే దేవ సహాయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీకి 16 ఏళ్ళు నిండుకున్నాయి.. ఇక దూకుడే



**యర్రగొండపాలెం, మార్చి 12, ప్రభాతవార్త**

రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు యర్రగొండపాలెంలో ఘనంగా జరిగాయి. యర్రగొండపాలెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీతో బస్టాండ్ సెంటర్‌లోని ప్రధాన కూడలిలోని దివంగత నేత వైఎస్సార్ విగ్రమానికి భారీ గజమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సభలో కార్యకర్తలను ఉద్దేశించి పలువురు నాయకులు ప్రసంగించారు. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టిందని, పార్టీ ఆవిర్భావం మొదలు నిత్యం జనంతో మమేకమై నడిచిన పార్టీ చరిత్రలో ఏది లేదని అది ఒక వైసీపీ పార్టీదేనని అన్నారు. ప్రజలతో మమేకమై చరిత్ర తిరగరాస్తు ప్రజల ఆశీర్వాద బలంతో అనూహ్యంగా, అబ్బురపరిచే రీతిలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, మండల పార్టీ నాయకులు మూర్తిరెడ్డి, సర్పంచ్‌లు పల్లెపోగు ఫిలిప్స్, కరంతోటి సురేష్, ఇలాకోటి శివారెడ్డి, రాగాల వెంకటయ్య, జడ్పీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి బహుకరణ



**నాగులుప్పలపాడు, మార్చి 12, ప్రభాతవార్త**

మండలంలోని మాచవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి బహుకరణ కార్యక్రమం గురువారం జరిగింది. మాజీ సర్పంచ్, సొసైటీ ప్రెసిడెంట్ ఈ.రమణారెడ్డి 31మంది పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, స్కేల్, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివరాం ప్రసాద్, పీడీ సురేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పెద్దపవని అంగన్‌వాడీలో పరిశుభ్రత పక్షోత్సవాలు



**లింగసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త**

మండలంలోని పెద్ద పవని సెక్టార్ పెద్దపవని ఎస్టీ అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ పరిశుభ్రత పక్షోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాధాదేవి మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి గర్భవతులకు, బాలింతలకు వివరించారు. మార్చి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అంగన్‌వాడీ పరిశుభ్రత పక్షోత్సవాలు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులు సకాలంలో టీకాలు వేయించుకొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. రక్తహీనత లేకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని చెప్పారు. పిల్లలు ఆహారం తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. కార్యక్రమంలో పెద్దపవని సెక్టార్ అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

# జే సి శ్రీనివాసులుని కలిసిన నందం శేఖర్



**మార్కాపురం టౌన్, మార్చి 12, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును అఖిల భారత మాల సంఘాల జేఏసీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు నందం శేఖర్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యల పై తక్షణం స్పందించి పరిష్కారం చూపాలని వారిని కోరారు. జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా ఇశ్రాయేలు, జిల్లా ఉపాధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి మాల జోర్నాస్, సలహాదారులు లింగాల రామయ్య, డివిజన్ అధ్యక్షులు అంబడిపూడి చిన్న రామయ్య, గొట్టేముక్కుల శ్రీనివాసులు, మండల అధ్యక్షులు దొక్కా లక్ష్మయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జెండా పేదలకు అండా

**- మాట మీద నిలబడే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



**పుల్లలచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పుల్లలచెరువులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి జై జగన్ జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా అధికారం ఉన్నా లేకున్నా, ప్రజల పక్షంలో పోరాటం కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఆయన కొనియాడారు. ప్రత్యర్థులు చెప్పిన ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించి అబద్దాల మాటలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. కేంద్రం ఇచ్చిన అప్పులన్నీ ఏమైపోతున్నాయో తెలియడం లేదు. పోలవరం అభివృద్ధి లేదు, రాయలసీమ అభివృద్ధి లేదు. పెట్టుబడులు అన్ని అమరావతిలోనే పెట్టుబడుతున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రభుత్వం దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గానీ ఎప్పుడు చూడలేదని ఆయన ఎద్దేవ చేశారు. ఇంత దరిద్రమైన ప్రభుత్వం ఇంతకుముందు రాలేదు, భవిష్యత్తులో కూడా రాదు. భగవంతుడే ఈ రాష్ట్రాన్ని కాపాడాలి అన్నారు. అదే విధంగా వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ జగనన్న వైసీపీ పార్టీ స్థాపించిందే పేద బడుగు, బలహీన వర్గాల కోసమే అన్నారు. గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడి అకౌంట్లో డబ్బులు వేసి ప్రజల మన్ననలను పొందిన వ్యక్తి మన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ఏదైతే చెప్పాడో అంతకుమించి మాట నిలబెట్టుకున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అది చేస్తాం ఇది చేస్తామంటూ ఏది చేయకుండా ప్రజలను మభ్యపెట్టి నట్టేటా ముంచారని ఆయన ఎద్దేవ చేశారు. ప్రజలు ఇకనైనా తెలుసుకుని ఇటువంటి వెన్నుపోటు మాటలు నమ్మకుండా రేపు రాబోయే రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కొర్లకుంట జానకి రఘు, చేపల మడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, మల్లాపాలెం సర్పంచ్ ఆవుల రమణారెడ్డి, జడ్పీటీసీ వాగ్యా నాయక్, యూత్ అధ్యక్షులు కంచర్ల దినేష్, తంగిరాల చరణ్‌రెడ్డి, తంగిరాల నాసర్‌రెడ్డి, గడ్డం సుబ్బయ్య, కాశీంవలి, కంచెర్ల ఏడుకొండలు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిరదల అశోక్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి రిఫ్రెషర్ ట్రైనింగ్



**పుల్లలచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయంలో మండల చెంచు ప్రాంత సచివాలయ సిబ్బందికి నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్ రిఫ్రెషర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ట్రైకార్ మేనేజింగ్ డైరక్టర్ సీపీ మణికుమార్ ఆదేశాల మేరకు, పీఎంయు సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్ సూచనలతో ఎంపీడీఓ మరియదాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పుల్లలచెరువు-1,2 శతకోడు, ముటుకుల, ఐటీవరం-1, తెల్లగట్ల, ఎండ్రపల్లి, కొమరోలు, నరజముల తండా గ్రామాలకు చెందిన 9 సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు. చెంచు గిరిజనులకు అందిస్తున్న సేవలపై ముఖ్యంగా ఆధార్, జనన- మరణ ధృవపత్రాలు, రైస్ కార్డు, అన్నదాత సుఖీభవ పథకం, భూముల మ్యూటేషన్ వంటి అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. రిసోర్సు పర్సన్‌గా పాడేరు ఐటీడీఏకు చెందిన ఆర్.రామగోపాల్ పాల్గొని ఆధార్, రైస్ కార్డు అప్డేట్లు, పథకాల రిజెక్షన్ కారణాలు, వారసత్వ భూముల బదిలీ విధానం, లేట్ బర్త్- డెత్ సర్టిఫికేట్ల ప్రక్రియ, బ్యాంక్ ఎన్పీసీఐ సమస్యల పరిష్కారంపై వివరించారు. ట్రైనింగ్ అనంతరం సిబ్బందికి ట్రైనింగ్ మెటీరియల్ అందజేశారు. అనంతరం ఎంపీడీవో మరియదాసు మాట్లాడుతూ చెంచుల సంక్షేమ కార్యక్రమాల్లో సమన్వయంతో పని చేసి వారికి వేగవంతంగా సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎంయు ఏపీఐఓ మధుసూదనరావు, షేక్ కమురుద్దీన్, షేక్ మహబూబ్ భాషా, అలాగే అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు జమ

**లింగసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త**

నేడు సాయంత్రం 4గంటలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా 22వ విడతలో భాగంగా రూ.2వేలు చొప్పున మొత్తం 4882 మంది రైతులకు కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం మండలానికి రూ.0.98 కోట్ల రూపాయలు నగదును, అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మూడవ విడతగా రూ.4000 చొప్పున మొత్తం 5764 మంది రైతులకు గాను రూ.2.31 కోట్ల నగదును విడుదల చేస్తారని, మొత్తం కలిపి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రూ.3.28 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో డీబీటీ విధానం ద్వారా నేరుగా జమ చేసి, రైతుల వ్యవసాయాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి, రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరులో రేపు సాయంత్రం 4 గంటలకు ప్రత్యక్ష ప్రసారం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు శాసనసభ్యులు, ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి లింగసముద్రం మండలంలోని రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా మండల వ్యవసాయాధికారిణి సీహెచ్‌వీఎల్ దుర్గ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# మాన్యత టెక్‌పార్క్ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్‌స్టాప్

**- బెంగుళూరు ప్రయాణికులు విజ్ఞప్తి**

**కందుకూరు మార్చి 12,ప్రభాతవార్త**

కందుకూరు ఆర్టీసీ డిపోకి చెందిన బస్సులకు బెంగుళూరు సిటీలో మాన్యతటెక్‌పార్క్‌వద్ద రిక్వెస్ట్‌స్టాప్ ఏర్పాటుచేయాలని పలువురు ప్రయాణికులు కందుకూరు ఆర్టీసీ డిపో యాజమాన్యానికి విజ్ఞప్తిచేస్తున్నారు.కందుకూరు డిపో బస్సులు నిత్యం బెంగుళూరుకు రాకపోకలు చేస్తున్నాయి. అయితే బెంగుళూరులో వివిధ ప్రాంతాలలో పలు పనులపై నివాసం ఉండేవారందరికి సిటీలోని మాన్యత టెక్ పార్క్ సెంటర్ బోర్డింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. కావున అక్కడ రిక్వెస్టస్టాప్ ఏర్పాటుచేయాల్సిందిగా పలువురు ప్రయాణికులు విజ్ఞప్తిచేస్తున్నారు

# శ్రీశైలం వెళ్లే చిరువ్యాపారుల వాహనాలను

## దోర్నాల ఫారెస్టు చెక్ పోస్టు వద్ద నిలిపివేత

**- పిల్లాపాపలతో మూడు రోజులుగా ఇబ్బందులు పడ్డ కర్ణాటక చిరు వ్యాపారులు**

**- అటవీ అధికారుల చర్యలపై ధర్నా రాస్తారోకో**



**పెద్దదోర్నాల, మార్చి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దోర్నాల ఫారెస్టు చెక్ పోస్టు వద్ద శ్రీశైలం వెళ్లే కర్ణాటక చిరు వ్యాపారుల వాహనాలను గతమూడు రోజులుగా నిలిపివేయడంతో పిల్లాపాపలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో చిరు వ్యాపారులు ఫారెస్టు చెక్ పోస్టు వద్ద రోడ్డుపై బైటాయించి రాస్తారోకో చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచి పోయి ట్రాఫిక్ స్తంభించింది. ఉగాది పర్వదినం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలం వెళ్లారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని కర్ణాటక రాష్ట్రం దావనగరే, రాయచూర్‌కు చెందిన చిరు వ్యాపారులు గృహ అలంకరణ వస్తువులు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, దారాలు పూసలు అమ్ముకునేందుకు వాహనాలలో సరుకులు పెట్టుకుని శ్రీశైలం వెళ్తారు. శ్రీశైలం మార్గంలో వెళ్లాలంటే తప్పనిసరిగా దోర్నాల ఫారెస్టు చెక్‌పోస్టు మీదుగా వెళ్లాల్సిందే. వీరు శ్రీశైలం వెళ్తున్న తరుణంలో స్థానిక ఫారెస్టు చెక్ పోస్టు వద్ద వీరి వాహనాలను ఫారెస్టు సిబ్బంది అడ్డుకొని శ్రీశైలం వెళ్లకుండా నిలిపివేశారు. దీంతో గత మూడు రోజులుగా మహిళలు చిన్న పిల్లలతో కలిసి ఫారెస్టు చెక్ పోస్టు వద్ద ఆగిపోవాల్సి వచ్చిన పరిస్థితి నెలకొంది. వాహనాల్లో రోడ్డు పక్కన ఉండాల్సి రావడంతో తాగునీరు, ఆహారం వంటి మౌలిక అవసరాలు అందుబాటులో లేక వ్యాపారులు, పిల్లలు తీవ్ర అగచాట్లు పడ్డారు. కుటుంబాలతో కలిసి దూర ప్రాంతాల నుంచి వచ్చిన తమను అనుమతించకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతారని, పర్యావరణానికి ముప్పు కలుగుతుందని దీంతో అధికారుల ఆదేశాలతో వాహనాలను నిలిపివేస్తున్నామని ఫారెస్టు సిబ్బంది చెబుతున్నారు. అదేమీ లేదు గత 20 సంవత్సరాల నుంచి ఉగాది పర్వదినానికి శ్రీశైలంలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్నామని, అనుకోని రీతిలో ఈ అడ్డంకులు ఏంటని రోడ్డుపై బైటాయించి ధర్నాతో తమ నిరసనలు తెలిపారు. చిన్న పిల్లలతో మూడు రోజులుగా రోడ్డుపై పడిగాపులు కాస్తున్నామని అధికారులు తమ సమస్యను పరిగణలోకి తీసుకుని వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు. పోలీసులు ఫారెస్టు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అనుమతిచ్చారు. దీంతో ట్రాఫిక్‌ను తొలగించారు. సమస్య పరిష్కారమైంది.

# దత్త దీక్షమాలధారణ ప్రారంభం



**లింగసముద్రం, మార్చి 12, ప్రభాతవార్త**

లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో గురువారం మొగిలిచర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారి దత్త దీక్ష మాల ధారణ, మండల దీక్ష ప్రారంభం అయింది. ప్రతి సంవత్సరం లాగానే ఇప్పుడు కూడా భక్తులలో అదే ఉత్సాహం. అదే భక్తి పారవశ్యం. శరణం దత్తయ్యా శరణు దత్తా అనే నామ స్మరణ బుధవారం సుమారు 150 మంది మాలధారణ వేయటం జరిగింది. మరలా శుక్రవారం నాటికి దాదాపుగా 1200 మందికి పైగా దత్త దీక్ష స్వీకరిస్తారు. ఆ తరువాత ఆదివారం మరి కొందరు.. ఆపై అర్ధమండల దీక్ష.. ఏప్రిల్ 1 మరియు 2 స్వీకరిస్తారు. బుధవారం మాలాధారణ చేసిన భక్తులలో చాలా మంది మందిరం వద్దే ఉండటానికి నిర్ణయం తీసుకున్నారు. స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయం దగ్గర ఉన్న స్వాములకు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు రాత్రి పూట అల్పాహారం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

## చలి వేంద్రంను ప్రారంభించిన మంత్రి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్



**సంతమాగులూరు, మార్చి 12, ప్రభాత వార్త**

తండ్రి జ్ఞాపకార్థంగా కుమారుడు మందలపు అజయ్‌కుమార్ చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామం అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ అన్నారు. మండలంలోని చవిటిపాలెం గ్రామంలో వేసవి కాలం కావడంతో బాటసారుల కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ మందలపు రాంబాబు జ్ఞాపకార్థం పార్టీ యువనాయకులు మందలపు అజయ్ కుమార్ ఏర్పాటు చేసిన మండలంలోనే తొలి మంచినీటి చలివేంద్రంను గొట్టిపాటి హర్షవర్ధన్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు జలం జీవనాధారం. అలాంటి జీవనాధారం అయిన జల వనరులు అంతరిస్తున్న సమయంలో యువత ముందుకు వచ్చి బాటసారుల కోసం త్రాగు నీరు అందజేయడం శుభ పరిణామం అని అన్నారు. తన తండ్రి ఆశయ సాధన కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని యువత కూడా ఇలాంటి కార్యక్రమాలు విరివిగా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ వల్లేపు వీరాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు చేవూరు వాసిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్, గ్రామ యువత కందిమల్ల ఆదినారాయణ, మర్లపాటి అశోక్ కుమార్, పిల్లలమర్రి కృష్ణ, వీరవల్లి చినవెంకట్రావు,పసుపులేటి కోటేశ్వరరావు,ధూపాటి యేసోబు,గ్రామనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగుబలహీన వర్గాల అభ్యున్నతే వైసీపీ ధ్యేయం

**- నియోజకవర్గంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





**కందుకూరు మార్చి 12,ప్రభాతవార్త**

బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా 15ఏళ్ల కిందట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని వైసీపీ సీనియర్ నాయకులు అడ్వకేట్ ఎం.కిషోర్,గ్యారా మనోహర్‌లు అన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా మొక్కవోని ధైర్యంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రారంభించినట్లు తెలిపారు.అప్పటినుంచి రాజ్యాంగబద్ధంగా ప్రజలందరి సంక్షమాభివృద్ధికి నిర్విరామంగా కృషిచేస్తున్నట్లు వ్యాఖ్యానించారు.కందుకూరు నియోజకవర్గంలో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కందుకూరు వైసీపీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదనయాదవ్ సూచనలతో కందుకూరు,వలేటివారిపాలెం,గుడ్లూరు,ఉలవపాడు, లింగసముద్రం మండల కేంద్రాలలో ఆయా మండలాల ముఖ్యనేతలతో కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల పరిధిలోని గ్రామాల కార్యకర్తలు,నేతలు, వైసీపీఅబిమానులు పాల్గొన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.

**కందుకూరులో...**

ఈ సందర్భంగా పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్‌చేశారు.స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కిషోర్,మనోహర్‌లతోపాటు పలువురు మాట్లాడుతూ యువజనశ్రామికరైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు.పట్టణ అధ్యక్షుడు రషి మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు వైసీపీ అండదండలను వివరించారు.మహిళ,యువత,రైతు, కార్మిక కర్షిక,దళితబడుగుబలహీన వర్గాల ప్రజలకు వైసీపీ అండగా ఉందన్నారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం తనని నమ్మిన జనం కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 15ఏళ్లుగా నిర్విరామంగా పని చేస్తున్నారు.సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఒడుదుడుకులు ఆయన ఎదుర్కొన్నట్లు ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు తోకల కొండయ్య,ఈదర రమేష్,గంగిరెడ్డి,రావలకొల్లు బ్రహ్మానందం,వల్లూరు కోటేశ్వరరావు, ఉప్పుటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**వలేటివారిపాలెంలో...**

కుల,మత,వర్గ,రాజకీయాలకతీతంగా ప్రజలందరికి అభివృద్ధి,సంక్షేమపథకాలు అందించిన ఘనత వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిదేనని వైసీపీ మండల అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం అన్నారు.అణగారినవర్గాల ప్రజానీకానికి వైసీపీ అండగా ఉంటుందని ఆయన వివరించారు.గురువారం వైసీపీ 16వ ఆవిర్భావదినోత్సవ వేడుకలును వలేటివారిపాలెంలో ఘనంగా నిర్వహించారు.వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్‌యాదవ్ నేతృత్వంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు వివరించారు. తొలుత ఆయన పార్టీ జెండా ఆవిష్కరించారు.కేక్ కట్‌చేశారు.స్వీట్లు పంచారు.బీసీల అభ్యున్నతికి రాజ్యాంగబద్ధంగా కృషిచేస్తున్న వ్యక్తి ఈ దేశంలో మాజీ సీఎం జగన్ ఒక్కరేనన్నారు.తాను నమ్మిన సిద్ధాంతానికి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారన్నారు.ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర,గుత్తా గోపి,ఇరపని అంజయ్య,శివరామిరెడ్డి తదితరులు పార్టీ ఆవిర్భావ ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కుమ్మర మాల్యాద్రి,బి.శ్రీను,చుండి మాజీ సర్పంచ్ కామినేనినరసింహం,ఇరపని అంజయ్య,యానాది,చినగంగయ్య,అమ్మపాలెం చెన్నుబోయిన శ్రీను, మార్తాల ఓబులుకొండు, ఈర్ల అనిల్,పొట్టేళ్ల కిష్టయ్య, అంజయ్య,అంకభూపాలపురం మర్రి అంజయ్య,సుధాకర్ దామా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే అన్నదాత సుఖీభవం నిధులు విడుదల

**- 5 మండలాలకు రూ.18.33 కోట్లు**

**కందుకూరు మార్చి 12,ప్రభాతవార్త**

ఈ నెల 13వ శుక్రవారం అన్నదాత సుఖీభవపథకం నిధులను విడుదల చేయనున్నట్లు కందుకూరు వ్యవసాయశాఖ ఏడీ శేషారెడ్డి తెలిపారు.కందుకూరు నియోజకవర్గంలోని 5మండలాలకు పి.యం.కిసాన్ సమ్మాన్‌నిధి పథకంలో భాగంగా 22వ విడతలో భాగంగా 27,919 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున రూ.5.58 కోట్లు, అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద 3వ విడతగా ఒక్కొక్కరికి రూ.4వేలు చొప్పున 31,853 మందికిరూ.12.74కోట్లు వెరసి రూ.18.33 కోట్లను నేరుగా రైతుల ఖాతాలలో డిబిటి విధానం ద్వారా జమచేయనున్నట్లు శేషారెడ్డి తెలిపారు.వలేటివారిపాలెం మండలంలో 6365మందికి పి.యం.కిసాన్ పథకంకి గానూ రూ.1.13కోట్లు,అన్నదాత సుఖీభవ పథకంకిగానూ రూ.2.55కోట్లు వెరసి రూ.3.68కోట్లును రైతుల ఖాతాలకు జమచేయనున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా వ్యవసాయ అభివృద్ధికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాల గురించి పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.కావున రైతులు,రైతు మహిళలు,యువత మరియు ఔత్సాహికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా ఆయన సూచించారు.

## హెచ్ఎంపాడు కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**- పాఠశాల ప్రిన్సిపాల్ అంజమ్మ**



**హనుమంతునిపాడు, మార్చి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి మార్చి 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం సీఎస్ఈ అలాగే 6వ తరగతి ప్రవేశాలకు విద్యార్థినీల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ టి.అంజమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో(సీఎస్ఈ) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో 40 సీట్లు 6వ తరగతిలో 40 సీట్లుకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 7,8,9,10వ తరగతిలో మిగిలి ఉన్న సీట్ల కోసం విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశాలకు ఏపీకేజీబీవీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన పేద విద్యార్థినులు, అనాథలు, బడి బయట ఉన్న బాలికలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర పూర్తి వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ అంజమ్మ కోరారు.

## మన వ్యవసాయ రంగాన్ని దివాళ తీయించే అమెరికాతో వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్



**మార్కాపురం టౌన్, మార్చి 12, ప్రభాతవార్త**

మన వ్యవసాయ రంగాన్ని దివాళ తీయించే అమెరికాతో వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని గురువారం కోర్టు సెంటర్లో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమెరికాతో చేసుకుంటున్న ద్వైపాక్షిక ఒప్పందం మన వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతుందన్నారు. ఈ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని పాలకులు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఇప్పటికే వ్యవసాయ రంగ సంక్షోభం పెరిగి రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అవుతున్నాయన్నారు. విత్తన చట్టాలు, విద్యుత్ చట్టాలు, నీటి యాజమాన్య చట్టాలన్నీ కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి, కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేస్తున్నదని అన్నారు. ధరల నియంత్రణకు నిధులు కేటాయించకుండా, రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధరల చట్టం చేయకుండా రైతాంగం యొక్క నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పేద రైతులు, కౌలు రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను దొంగచాటుగా అమలు చేస్తుందన్నారు. ఈ స్థితిలో అమెరికాతో చేసుకునే వాణిజ్య ఒప్పందం భారత వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన దేశం నుంచి ఎగుమతి చేసే వస్తువుల మీద, వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తుల మీద అమెరికా 18 శాతం పన్నులు వేస్తూ, అదే అమెరికా నుండి మన దేశానికి దిగుమత అయ్యే వస్తువుల మీద ఒక్క రూపాయి కూడా పన్ను వేయరాదని ఈ ఒప్పందంలో ఉందని తెలిపారు. ఎవరి ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుంటున్నదని ఆయన ప్రశ్నించారు. దానికి తోడు నేడు జరుగుతున్న యుద్ధంతో మన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, అవసరమైన దిగుమతులు ఆలస్యమై దేశంలో పతనస్థై భారం పడేటువంటి ప్రమాదం వచ్చిందని అన్నారు. ఇప్పటికే గ్యాస్ ధరలు పెరగటం సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాణిజ్య సిలిండర్ల దొరకక హోటల్లో హాస్టల్లో వ్యాపార సంస్థలను మూసేసు కోవాల్సిన పరిస్థితి చిన్నని అన్నారు. యుద్ధాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం చేయకుండా అమెరికా ఇజ్రాయిల్ లాంటి సామ్రాజ్యం వాళ్ల దేశాలతో స్నేహం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రపంచ శాంతిని కోరుకునేది ప్రజలంతా ఉద్యమాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. యుద్ధాన్ని ఆపేందుకు తన శక్తి మేరకు మోడీ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లా ప్రజల ఆశల కొండ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య డిమాండ్ చేశారు. ప్రాజెక్టుకు నీళ్ల వదిలేయలోపే నిర్వాసితులందరికీ న్యాయ సమ్మతమైన పరిహారం అందించాలని, 18 ఏళ్ల నిండిన వారందరికీ పరిహారం దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు నాయకులు డికెఎం రఫీ, కెవిపిఎస్ నాయకులు రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి మాల్యాద్రి, జిల్లా నాయకులు తురకా ఏడుకొండలు, కె. వెంకటమ్మ, యం.రమేష్, బి రత్నం, సిహెచ్ కోటమ్మ, వై.టి. ఆంజనేయులు, జి. రాములు, ఆడివయ్య, ఆర్. తిరుపతయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ బహుకరించిన గ్రామపెద్దలు



**దర్శి, మార్చి 12, ప్రభాతవార్త**

శేషంవారిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవసరార్థమై గ్రామంలో ఉన్న పెద్దలు

పాఠశాలకు రూ.50వేలు విలువ కలిగిన కంప్యూటర్‌ను ఎంఈఓ-1 మాలకొండయ్యకి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నాగేశ్వరరావుకు, సిబ్బంది కి గ్రామ పెద్దలైన సానె సుబ్బయ్య,శేషం నరసింహారావు,సానె గురవయ్య, గనికల బాల గురవయ్య, సానె గణపతి, కత్తి నాగేశ్వరరావు, నానబాల గుండారావు, పోతంశెట్టి సుబ్బారావు, కొమిరిశెట్టి లింగయ్య, మాదాసు రామాంజనేయులు, సుంకర రామయ్య, పళ్ళపాటి శ్రీను అందజేశారు. పాఠశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీరో ఖాతాలు కానీ ఇతరులు అని ఉంటే సరిచేసుకోండి

### - డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్



**ముండ్లమూరు, మార్చి12, ప్రభాతవార్త**

రెవెన్యూకు సంబంధించి రైతు ఖాతాదారుల పాస్ పుస్తకాల్లో ఎవరికైనా జీరో ఖాతాలు ఉన్న ఇతరులు అని పడినటువంటి వాటిని సరిచేసుకోవచ్చని డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వీఆర్వో తోటి మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ వేసవి సంభవిస్తున్న సమయంలో ఎండుల ఎక్కువగా ఉండటం వలన రైతులు ఎవరైనా ఉదయం సమయంలో, సాయంత్రం సమయంలో పొలాల్లోని పనులు చేసుకోవాలని ఎండ సమయంలో ఇంటి దగ్గరనే ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముండ్లమూరు, మార్చి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ముండ్లమూరు సెంటర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్స్‌న్ బూచేపల్లి వెంకాయమ్మల ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముండ్లమూరు సెంటర్లో దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్దపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో చెప్పిన హామీలన్ని పేదవాడి గడప దగ్గరికి వెళ్లే విధంగా అమలు చేసిన ఘనత మాజీ సీఎం జగనన్నది అని మరలా వచ్చే ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రత్నరాజు, వైసీపీ నాయకులు మేడికొండ జయంతి, సూదిదేవర అంజయ్య, బంక నాగిరెడ్డి, దుగ్గినేని రామకృష్ణ, అన్నపురెడ్డి బిక్షాలరెడ్డి, ఎనుముల శ్రీనివాసులురెడ్డి,అన్నపురెడ్డి ఆదినారాయణరెడ్డి, పాలడుగు చిరంజీవి, వేముల శ్రీనివాసరావు, మనం వెంకటరావు, గోపనబోయిన శ్రీనివాసరావు, పచ్చా రవీంద్రారెడ్డి,పాలెపోగు డగ్లస్,అంబటి వెంకటేశ్వరరెడ్డి,కుంటా అచ్చారావు,బిజ్జంకృష్ణారెడ్డి, పోలవరం కృష్ణారెడ్డి,గోపనబోయిన ఏడుకొండలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు శుభపరిణామం - హర్షవర్ధన్



**బల్లికురవ, మార్చి12, ప్రభాతవార్త**

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని మంత్రి గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ అన్నారు.గురువారం మండలంలోని చవిటిపాలెం గ్రామంలో ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన మందలపు అజయ్‌కుమార్ తన తండ్రి, రాంబాబు జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ప్రారంభమైన నేపథ్యంలో యువత ముందుకు వచ్చి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లెపు వీరాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు చేవూరు వాసిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, దూపాటి ఏసోబు, గ్రామ యువత కందిమల్ల ఆదినారాయణ, మర్లపాటి అశోక్ కుమార్, పిల్లలమర్రి కృష్ణ, వీరవల్లి చిన వెంకట్రావు, పసుపులేటి కోటేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా సెక్రటరీగా ఎండ్లూరి బన్నీ నియామకం



**హనుమంతునిపాడు, మార్చి 12, ప్రభాతవార్త**

విజయవాడలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన డిస్టిక్ కమిటీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్‌రావు అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా సెక్రటరీగా ఎండ్లూరి బన్నీని నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బన్నీకి పలువురు అభినందనలు తెలిపారు.

## నేడు సాయంత్రం మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

**గిద్దలూరు, మార్చి 12 ,ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో నేడు శుక్రవారం సాయంత్రం 4గంటలకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 3వ విడత రైతులకు నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయ వర్గం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని 3వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.6వేలు జమ కానున్నాయని తెలిపారు. కావున నియోజకవర్గంలోని రైతన్నలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల చేసుకోవాలి

### - ప్రత్యేకాధికారిణి డి మాల కొండమ్మ



**రాచర్ల, మార్చి 12 ప్రభాతవార్త**

రాచర్ల కేజీబీవీ పాఠశాల/ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారిణి డి మాల కొండమ్మ గురువారం తెలిపారు. 2026 -2027 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతికి 40 సీట్లు, ప్రథమ ఇంటర్ (ఎంపీసీ గ్రూప్)కు 40సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటుగా 6, 7, 8, 9, 10 తరగతులు, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి ఖాళీగా ఉన్న సీట్లకు కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 8340864778 నెంబర్ సంప్రదించాలని ఆమె కోరారు.

## కళ్యాణ కట్టడి చెల్లించి స్వామివారి మాస కళ్యాణంలో పాల్గొనాలి

**రాచర్ల, మార్చి 12 ,ప్రభాతవార్త**

మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో శనివారం (రేపు) నిర్వహించే శ్రీ స్వామివారి మాస కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన దంపతులు కళ్యాణ కట్టడి చెల్లించి సాంప్రదాయ దుస్తులు ధరించి కళ్యాణోత్సవంలో పాల్గొనాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం నాగయ్య, చైర్మన్ ఎస్ నరసింహులు గురువారం తెలిపారు. కళ్యాణంలో పాల్గొనదలచిన దంపతులు కళ్యాణ కట్టడి రూ. 1516 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, కళ్యాణంలో సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని వారు కోరారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులు

## వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మార్కాపురం, మార్చి 12, ప్రభాతవార్త**

వై ఎస్ రాజశేఖర రెడ్డికి మార్కాపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి 15 సంవత్సరాలు పూర్తై 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మార్కాపురం పట్టణంలో పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కాపురం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ అన్న వెంకట రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని గడియార స్తంభం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, తదితర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన డీటీవో చంద్ర రాంబాబును కలిసిన బీజేపీ నాయకులు



**మార్కాపురం, మార్చి 12, ప్రభాతవార్త**

నూతనంగా మార్కాపురం జిల్లా రవాణా శాఖ డీటీవోగా నియమితులైన చంద్ర రాంబాబును బీజేపీ రాష్ట్ర నాయకులు పీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మార్కాపురం ప్రసిద్ధిగాంచిన పలకలను ఆయనకు బహుకరించారు. ఈ సందర్భంగా మార్కాపురం ప్రాంత ప్రజల రవాణా సమస్యలను డీటీవో దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిరోజూ మార్కాపురం పట్టణం నుంచి వందలాది మందిమహిళలు వ్యవసాయ కూలీలుగా చుట్టుపక్కల మండలాలకు వెళ్తున్నారని, వారికి సురక్షితమైన రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో అనేక మంది వ్యవసాయ కూలీలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, ఇటువంటి ఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉచిత బస్సుల అమలు తరువాత ఆటో డ్రైవర్లకు ఉపాధి తగ్గిందని, వారి పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ కిరణ్, రంగనాయకులు, నవీన్, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను సద్వినియోగపరచుకోవాలి

### - తహశిల్దార్ విజయభాస్కర్



**త్రిపురాంతకం, మార్చి 12,ప్రభాతావార్త**

ఈ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వము అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో తాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేసిందని ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగ పరచుకోవాలని మండల రెవెన్యూ అధికారి విజయ భాస్కర్ అన్నారు. మండల కేంద్రమైన త్రిపురాంతకం తహశిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన త్రాగునీటి చలివేంద్ర కేంద్రాన్ని స్థానిక తెలుగుదేశం మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి, తహశిల్దార్ విజయభాస్కర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విజయభాస్కర్ మాట్లాడుతూ ఈ వేసవిలో ప్రతి ఒక్కరూ వేసవి తాకిడిని తట్టుకునేందుకు తెల్లటి వస్త్రాలను ధరించాలని, భగభగ మండే ఈ ఎండలకు మధ్యాహ్న సమయంలో వృద్ధులు, చిన్నపిల్లలు ఎండలకు బయట తిరగవద్దు అని తెలిపారు. చెమట పోసినప్పుడు బయటకు రాకుండా ఇంటిలోనే కొంచెం విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఎక్కడైనా బయట ఉంటే చల్లని చెట్టు కింద సేద తీర్చుకోవాలని, దాహం వేయకపోయినా చల్లని నీటిని తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. బయటకు వచ్చే సమయంలో గొడుగులను విధిగా ఉపయోగించుకోవాలని అప్పుడే మనిషికి ఎలాంటి వడదెబ్బ తగలకుండా మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు వీలవుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో కూడా మేజర్ గ్రామపంచాయతీలో ఈ చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తహశిల్దార్ విజయభాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ కార్యాలయ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కలరెడ్డి పల్లె గ్రామంలో అగ్ని ప్రమాదం

**గిద్దలూరు, మార్చి 12 ప్రభాతవార్త**

గిద్దలూరు మండలంలోని అక్కలరెడ్డిపల్లి గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంటి వద్ద ఉన్న పూరి ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే పూరి ఇల్లు మంటలకు ఆహుతయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.50వేలు నష్టం వాటిల్లిందని ఇంటి యజమాని పుల్లమ్మ వాపోయింది.

## ఎమర్జెన్సీ ల్యాండింగ్ భూసేకరణపై గడ్కరీకి వినతి

### - ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

### - మాగుంటకి కృతజ్ఞతలు తెలిపిన ఈఎల్ఎఫ్-2 జేసీ నాయకులు



**సింగరాయకొండ, మార్చి 12,ప్రభాతవార్త**

శింగరాయకొండ వద్ద ఉన్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ స్ట్రిప్‌కు ప్రతిపాదించిన అదనపు భూసేకరణ అంశాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గురువారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం సమర్పించారు.అత్యవసర పరిస్థితుల్లో విమానాలు దిగేందుకు శింగరాయకొండ వద్ద ఎమర్జెన్సీ ల్యాండింగ్ సదుపాయం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ ల్యాండింగ్ స్ట్రిప్‌కు ఇరువైపులా మరికొంత భూమిని సేకరించేందుకు కేంద్ర రోడ్డు రవాణా,హైవేస్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.ఈ ప్రతిపాదిత భూసేకరణపై శింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు, కలికివాయి, కనుమల్ల గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదనపు భూసేకరణ వల్ల స్థానిక ప్రజల నివాసాలు, వ్యవసాయ కార్యకలాపాలు, రోజువారీ జీవన విధానానికి ఇబ్బందులు కలుగుతాయని వివరించారు.స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అంశాన్ని పునఃపరిశీలించాలని కోరగా, ప్రత్యేక బృందాన్ని పంపించి పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినందుకు ఈఎల్ఎఫ్-2 జేసీ నాయకులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం



**మార్కాపురం, మార్చి 12, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలోని కోర్ట్ సెంటర్‌లో గల అర్బన్ హెల్త్ సెంటర్‌లో 14 సంవత్సరాల బాలికలకు భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా నివారించేందుకు హెచ్‌పీవీ (హెచ్‌పివి) వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోమార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, జిల్లా డీఎంఅండ్ హెచ్‌ఓటి వాణిశ్రీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని చెప్పారు. ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఈ రోజు నుండి దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాబట్టి ప్రతి 14 సంవత్సరాల బాలిక తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

### - జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు



**మార్కాపురం, మార్చి 12, ప్రభాతవార్త**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మార్కాపురంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందో అధికారులను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి కొరత రాకుండా ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. అవసరమున్న పట్టణాల్లో ప్రజల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కూడా ఆయన తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తూ నీటి సమస్యలను అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేష్ బాబు, డీపీహెచ్ఈఓ శ్రీనివాసరావు, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణబాబు, ఇతర మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాలలోపు బాలికలు హెచ్‌పివి క్యాన్సర్ టీకాను వేయించుకోవాలి

### - తహశిల్దార్ విజయభాస్కర్

**త్రిపురాంతకం, మార్చి 12,ప్రభాతావార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న హెచ్‌పివి క్యాన్సర్ టీకాను 14సంవత్సరాలలోపు బాలికలు సద్వినియోగం చేసుకావాలని త్రిపురాంతకం మండల తహసిల్దార్ విజయ భాస్కర్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ టీకాపై అవగాహన,టీకా అందించే కార్యక్రమం వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ విజయ భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ విజయభాస్కర్ మాట్లాడుతూ భారత దేశానికి ఉన్న ముఖ్య ఆయుధం శాంతి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యం, విద్యా వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే సంతానం అభివృద్ధి జరుగుతుంది అన్నారు. సుమారుగా వాక్సిన్ సింగిల్ డోస్ 8వేల రూపాయలు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి వాక్సిన్ అందించే విధంగా చూడాలని అన్నారు. పూర్తి పరీక్షలు నిర్వహించే వ్యాక్సిన్ అందించడం జరుగుతుంది అన్నారు. డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ గర్భాశయ వ్యాధులు రాకుండా నియంత్రిస్తుంది. అధికారిగా మహిళా దినోత్సవం రోజున ప్రారంభించడం జరిగింది అన్నారు.14 నుండి15 సంవత్సరాల వయస్సు గలవారికి వ్యాక్సిన్ అందించడం జరుగుతుంది అన్నారు. మార్కాపురం జిల్లాలో మొదటి సరిగా మొదలు పెట్టడం జరిగింది అన్నారు. మొట్ట మొదటి సారిగా పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది అన్నారు. క్యాన్సర్ వ్యాధికి ఇంతవరకు మందు కనుక్కోలేదని ప్రస్తుత పరిస్థితులలో క్యాన్సర్ వ్యాధికి మందు కనుగొని అభివృద్ధి చెందిన దేశాల్లో భారత దేశం ఉండటం శుభ పరిణామం అన్నారు. గడచిన 7 సంవత్సరాల నుండి పోలియో కేసులు లేవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆళ్ల సుబ్బమ్మ, తెలుగుదేశం మండల పార్టీ కన్వీనర్ మేకల వలరాజు యాదవ్, బిజెపి మండల అధ్యక్షురాలు మునికుమారి మల్లికార్జున, ప్రజా ప్రతినిధులు, నాయకులు,డాక్టర్ జవహర్, సిహెచ్ ఓ మోహనరావు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం

### - అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

### - వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి విమర్శ



**గిద్దలూరు, మార్చి 12 ప్రభాతవార్త**

వైఎస్ఆర్సిపి ఆవిర్భావానికి 15సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగెడుతున్న సందర్భంగా గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి గురువారం గిద్దలూరులో ప్రెస్ మీట్ నిర్వహించారు. పార్టీ 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలతో సమావేశమై ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి లక్ష్యంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఏర్పడిందని తెలిపారు. పార్టీ స్థాపన నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు లబ్ధి పొందారని గుర్తుచేశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, నాయకులతో కలిసి కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ పక్రియ ప్రారంభం



**సంతనూతలపాడు, మార్చి 12, ప్రభాతవార్త**

సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నాడు 14 నుండి 15 సంవత్సరాల లోపు గల బాలికలలో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ముందస్తుగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 100 మంది బాలికలను వ్యాక్సినేషన్ నిమిత్తం గుర్తించారు. పలువురు బాలికలకు ఈ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంను మెడికల్ ఆఫీసర్ బి.సుధామణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, టీడీపీ నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, సీహెచ్ఓ మాధవరావు, పీహెచ్ఎన్ వీరమ్మ, వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులు ప్రభావతి, కృష్ణ, బ్రహ్మయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
టౌన్ బ్రాంచ్ (08999), ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002

**స్వాధీనత ప్రకటన** (లాంఛనాత్మక)
(స్థిరాస్తి కొరకు) రూల్ 8(1) & (2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా**, యొక్క దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : యూనిట్ చిరునామా: 1.మెస్సర్స్ క్రిస్టల్ గ్రానైట్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రొప్రయిటర్: శ్రీమతి ముద్దాన సత్యవతి**, సర్వే నెం.446/3, నాగరాజుపల్లి గ్రామం, దొంక రోడ్డు, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా-523301. **2.మెస్సర్స్ క్రిస్టల్ గ్రానైట్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రొప్రయిటర్: ముద్దాన సత్యవతి, భర్త:** రామాంజనేయ అలియాస్ రామాంజనేయ స్వామి, విజయపురి రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.402, 5వ లేన్, విజయపురి కాలనీ, గుంటూరు జిల్లా-522439, **3.శ్రీమతి ముద్దాన సత్యవతి, భర్త:** రామాంజనేయ అలియాస్ రామాంజనేయ స్వామి, ప్రొప్రయిటర్: మెస్సర్స్ క్రిస్టల్ గ్రానైట్స్ ఎక్స్‌పోర్ట్స్, ప్లాటు నెం.401, లక్ష్మీ నివాసం, వార్డు నెం.13, వికాస్ నగర్, గుంటూరు జిల్లా-522006. **4.శ్రీమతి ముద్దాన సత్యవతి, భర్త:** రామాంజనేయ అలియాస్ రామాంజనేయ స్వామి, ఫ్లాట్ నెం.403, శ్రీనివాస నిలయం, 2వ లేన్, రాజేంద్ర నగర్, గుంటూరు జిల్లా-522006. **(NPA - EB MSME-TL A/c No.39231867198, 40841830800 (GECL))** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.22-12-2025** నాటికి **రూ.38,45,023/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల నలభై అయిదు వేల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.22.12.2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు మొ॥ వాటితో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.22-12-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.09-03-2026** న దిగువ పేర్కొన్న ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత కొంత బకాయి చెల్లించినారు.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.22-12-2025** నాటికి **రూ.38,45,023/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల నలభై అయిదు వేల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ బ్రాంచ్, ఒంగోలు,** ప్రకాశం జిల్లా, వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

**శ్రీమతి ముద్దాన సత్యవతి, భర్త: రామాంజనేయ అలియాస్ రామాంజనేయ స్వామి గారికి చెందిన ఆస్తి:** ప్రస్తుతం బాపట్ల జిల్లా మరియు పూర్వం ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, మార్టూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, మార్టూరు మండలం మరియు నాగరాజుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.446/3లోని ఎ.0.75 సెంట్లు (లేదా) 3630 చ॥గ॥లు (మొత్తం గ్రానైట్ ఫ్యాక్టరీ భూమి మరియు భవనం మరియు మెషినరీ), రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.309/2018, తేది: 31.01.2018. **హద్దులు: తూర్పు :** శ్రీ దగ్గుబాటి అశోక్ బాబు మరియు ఇతరులు, **దక్షిణం :** శ్రీ జొన్నలగడ్డ చక్రయ్య గారి భూమి, **పడమర :** దొంక, **ఉత్తరం :** శ్రీ దగ్గుబాటి అశోక్ బాబు గారి భూమి.

తేది : 09-03-2026 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : టౌన్ బ్రాంచ్, ఒంగోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# జగన్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథంలో వైఎస్సార్‌సీపీ

## - కనిగిరిలో దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ సంబరాలు









**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త**

వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని కనిగిరిలో ఘనంగా నిర్వహించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత పామూరు రోడ్డులో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి పైపుల ఫ్యాక్టరీ వద్ద ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కనిగిరి చెక్‌పోస్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా స్మరించుకున్నారు. కార్యక్రమం అనంతరం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ 2011 మార్చి 12న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ప్రారంభమైన వైఎస్సార్ సీపీ నేడు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న శక్తిగా ఎదిగిందన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని, అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే పాలన తీసుకువచ్చారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ భృతి, ఆడ బిడ్డ నిధి, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ వంటి హామీలు అమలు కాలేదన్నారు. 2029 ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి, తమ్మినేని సుజాత, రాచపూడి మాణిక్యరరావు, ఆవుల భాస్కర్‌రెడ్డి,అయిమల్ల నాగమణి, రామనబోయిన శ్రీనివాసులు, ఎర్రబెల్లి దేవరాజ్, గూదూరి అబ్రహంలింకన్, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, దాసరి మురళి, మందాది కృష్ణారెడ్డి, ముల్లంగి శ్రీహరి, పోలక సిద్దారెడ్డి, పలుకూరి భాస్కర్, షేక్ మీరావలి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే మాలకొండారెడ్డి, మాదాల సుబ్బారావు, రామచంద్రుని ఐజాక్, పచ్చ వెంకట సుబ్బయ్య చౌదరి,శీలం శివారెడ్డి, సంగు కృష్ణారెడ్డి, శెట్టిపల్లి కొండయ్య, బత్తుల మాలి, నాలి వెంకటేశ్వర్లు, పోలంరెడ్డి బాలమాలకొండారెడ్డి, డబ్బుగొట్టు రవికుమార్, దేవర వెంకటేశ్వర్లు, బత్తుల ఏడుకొండలు,యాళ్ల కృష్ణారెడ్డి,కన్నెటి సుబ్బారెడ్డి,ఏకుల వెంకట సుబ్బారెడ్డి,భూమిరెడ్డి రామచంద్రారెడ్డి, దర్శి ఫణికుమార్, షేక్ షకీల్, మద్దిశెట్టి భారతి, మీనిగ రాధ, వీరంరెడ్డి సురేష్‌రెడ్డి, మోర సుబ్బారెడ్డి, మారం రెడ్డి తిరుపతిరెడ్డి, బాపట్ల కొండలరావు, కాసుల బాల గురవయ్య,దాసరి మాల్యాద్రి, దమ్ము వెంకటయ్య, మిట్ట రమేష్‌రెడ్డి,షేక్ ఖాశీం వలి,షేక్ ఖాదర్ జిలాని,కల్లు రవీందర్‌రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ సందాని,సూరసాని చిన్న కాశిరెడ్డి,నర్సింగ్ లక్ష్మయ్య,పైడాల మోహన్‌రెడ్డి, ముండ్లపాటి అబ్రహం, షేక్ సన్నీ, కుర్రచిరంజీవి, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, తూము వెంకటేశ్వరరెడ్డి, సంగటి మహేందర్‌రెడ్డి,వడ్డే రవి,వేముల గోపి,కరాటపు రాజారావు, షేక్ నంబర్ షరీఫ్, పోతిరెడ్డి రమణారెడ్డి, దర్శి సుబ్రహ్మణ్యం, గుండాబత్తిని వెంకటరావు చౌదరి,దద్దాల రాములు, తమ్మినేని కొండారెడ్డి,పత్తి సురేష్, షేక్ ఖాజా హుస్సేన్, మేకల వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి నారాయణరెడ్డి, బ్రహ్మయ్య, ఉస్తమూరి గోపాల్‌రెడ్డి,మన్నేపల్లి పేతురు,మితకాల తిరుపతయ్య,షేక్ ఖాజా,వంకదారి రాజా,బలసాని యోహోషువ, ముద్ద పాల్, షేక్ జానీ,బీరం కృష్ణారెడ్డి,గజ్జల కోటిరెడ్డి,నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కాసుల బాలయ్య, మడతల శివకృష్ణారెడ్డి, పాపనబోయిన నాగరాజు, చీమలదిన్నె శివ, దారుకుమల్లి కోటిరెడ్డి, వరిమడుగు రమణారెడ్డి, చిట్టాబత్తుని కృష్ణారెడ్డి, గోగుల కోటేశ్వరరావు, లైలా కిశోర్, పట్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25న ఎయిడెడ్ ఉపాధ్యాయుల నిరాహార దీక్ష ఏపీ టీచర్స్ గిల్ట్



**సింగరాయకొండ, మార్చి 12,ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఏప్రిల్ 25న జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడతామని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షుడు కె. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు.పొదిలి ఏబీఎం ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల, చీమకుర్తి మండలం ఎల్.రాజుపాలెం ఎయిడెడ్ క్రిస్టియన్ ప్రాథమిక పాఠశాల, పర్చూరు మండలం చెరుకూరు హిందూ ఎయిడెడ్ పాఠశాల, మార్టూరు మండలం రాజుపాలెం జేవియన్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల, ఇంకొల్లు మండలం గంగవరం శ్రీ ఒలేటి కృష్ణయ్య ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, ఇంకొల్లు ఎన్ఆర్‌వీఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలకు యాజమాన్యాలుఉపాధ్యాయులను చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారులు రిలీవ్ చేయలేదని పేర్కొన్నారు.కోర్టుకు వెళ్లిన కొన్ని యాజమాన్యాలకు మాత్రం ఉపాధ్యాయులను రిలీవ్ చేసి పంపుతున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించి 165 మంది ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

# నియోజకవర్గ అభివృద్దే ప్రధమ లక్ష్యం

**- కౌన్సిలర్ల పదవి కాలం ముగిసిన కమిటీగా ఏర్పడి సమస్యలు పరిష్కరిద్దాం**

**- అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట - ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య**



**చీరాల,మార్చి 12, ప్రభాతవార్త**

నియోజకవర్గ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. గురువారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సంద్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా ప్రశంత వాతావరణంలో చర్చలు జరుపుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో కమిటీగా ఏర్పడి ప్రజా సమస్యలను కలిసి పరిష్కరించుకుందామని సూచించారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా ఇళ్లస్థలాలు, డ్రైనేజీ తాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారంకోసంచర్యలు తీసుకుంటున్నామనిచెప్పారు.ఈ సమస్యలనుముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై పలు విషయాలను చర్చించారు. ఈ నేపథ్యంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.70 కోట్ల 66 లక్షల వ్యయంతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా,అంచనా ఖర్చు రూ.69 కోట్ల 72 లక్షలుగా పరిగణించారు. చైర్మన్ ప్రతిపాదనను వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఆమోదించారు. అనంతరం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని మొత్తం 118 అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. మొత్తానికి కౌన్సిల్ సమావేశం ఎలాంటి వాదనలకు తెరతీయకుండా ప్రశాంతంగా ముగిసింది.

# విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకా పంపిణీ



**కురిచేడు, మార్చి12, ప్రభాతవార్త**

కురిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ముప్పు తప్పించేందుకు 14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పీవీటీకా పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది.14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15 సంవత్సరాలలోపు అమ్మాయిలకు ఈ టీకా ఇస్తున్నట్లు తెలిపారు. వ్యాక్సిన్ యొక్క ఉపయోగాలు,ఇంజెక్షన్ ఇచ్చిన చోట నొప్పి, ఎర్రదనం,తేలికపాటి జ్వరం వంటి లక్షణాలు కనిపించవచ్చని, అవి రెండు మూడు రోజుల్లో తగ్గిపోతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవితేజ కుమార్, ఎంపీడీవో పీహెచ్ సత్యప్రసాద్, కురిచేడు గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యుల ప్రశ్నలు సమాధానాలతో ప్రశాంతంగా ముగిసిన సర్వసభ్య సమావేశం

**- కొరిసపాడు ఎత్తిపోతల పథకానికి 35 కోట్లు మంజూరు చేయించిన మంత్రి గొట్టిపాటికి ధన్యవాదాలు - ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి**





**కొరిసపాడు , మార్చి 12,ప్రభాతవార్త**

సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సవివరంగా సమాధానాలు సంతృప్తికరంగా ఇవ్వడంతో కొరిసపాడు మండల సర్వసభ్య సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం ఎంపీపీ ప్రసన్న కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమెతోపాటు ఎంపీడీవో రాజ్యలక్ష్మి, అద్దంకిఆర్డీవో ఆఫీస్ నుంచి డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు సురేష్ బాబు, జడ్పిటిసి తుళ్లూరి వెంకటరమణలు పాల్గొన్నారు.సభకు అధ్యక్షత వహించిన ఎంపీపీ ప్రసన్న కుమారిమాట్లాడుతూ ముందుగా పెండింగ్ లో ఉన్న కొరిసపాడు ఎత్తిపోతల పథకాని పూర్తి కావడానికి 35 కోట్ల రూపాయలను ప్రత్యేక శ్రద్ధ వహించిమంజూరు చేయించిన ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. అనంతరం ఎంపీడీవోరాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఇప్పటి ప్రజాప్రతినిధుల పదవీకాలంలో ఇంకా ఒకటో, రెండో సమావేశాలు మాత్రమే జరుగుతాయి అన్నారు. సర్పంచులకు మాత్రమే ఇదే చివరి సర్వసభ్య సమావేశం అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఆర్టీసీ డిఎం బి రామ్మోహన్రావుని ఉదయం 9 గంటల సమయంలో మేదరమెట్ల నుంచి పమిడిపాడు కి ఒక బస్సును నడపవలసిందిగా కోరారు. ఆర్టీసీ డిఎం బి రామ్ మోహన్ రావు ప్రస్తుతం బస్సుల కొరత ఉందని జూన్ జూలై నాటికి ఏర్పాటు చేశారా ప్రయత్నిస్తామన్నారు. అనంతరంమండల స్థాయి అధికారుల తో వారి,వారి శాఖల పనితీరు గురించి మాట్లాడాలన్నారు. ఏపీవో గాయత్రి లక్ష్మి మాట్లాడుతూ వి బి జి రామ్ జి పథకం క్రింద మండలంలోని గ్రామాల లోని కూలీలకు ఒక లక్ష 83 వేల పని దినాలను లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. ఇప్పటికి 1,71,000 పని దినాలను కల్పించామన్నారు. మిగిలిన 12,000 పని దినాలు కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు. బాపట్ల జిల్లాలో విబిజి రాంజీ పథకం కింద పని దినాలు కల్పించడంలో కురిసిపాడు మండలం ప్రథమ స్థానంలో ఉందన్నారు. అలాగే 74 ఎకరాలలో పార్టీ కల్చర్ ఏర్పాటు చేశామన్నారు. క్యాటిల్ షెడ్లు 70 దాకా నిర్మించామన్నారు. కూలీలు ప్రతి ఒక్కరూ కేవైసీ చేయించుకోవాలని రోజుకు రెండుసార్లు ఫోటోలు కూడా దిగాలన్నారు ఉదయం 6:00కి పని చేసే ప్రదేశానికి వస్తే నాలుగు గంటల తర్వాత మరొకసారి తమ సిబ్బంది ఫోటోలు తీస్తారన్నారు. మండల డిప్యూటీ తహసీల్దారు మెహతాజ్ రెవిన్యూ శాఖ గురించి వివరాలను తెలియజేశారు. గ్రామాలలోని ప్రజలు తమ భూ సమస్యల గురించి నేరుగా కార్యాలయంలో కలిస్తే వారి సమస్యలను పరిష్కరిం చేలా పనిచేస్తామన్నారు. కొరిసపాడు ప్రాథమిక కేంద్రం వైద్యురాలు అక్షిత మాట్లాడుతూ మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నిరోధానికి కేంద్ర ప్రభుత్వం హెచ్ పి వి టీకాలను అందిస్తుందన్నారు. ఎనిమిది వేల రూపాయల విలువగల ఈటీ కాలను 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు గల యువతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అని తెలియజేశారు. గ్రామాలలోని తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు ఈ టీకాలను తప్పనిసరిగా వేయించాలని సూచించారు. మండల ఏవో ఎస్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుంచి అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాలో జమ కానున్నాయన్నారు. రైతులు తాము పండించిన శనగలను మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం ఏర్పరిచిన శనగల కొనుగోలు కేంద్రాలలో శనగలు అమ్ముకొని మంచి ధరలను పొందవచ్చు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రసాద్ తమ శాఖ ద్వారా చేపట్టిన, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి సవివరంగా సమావేశంలో తెలియజేశారు. ఇలా మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల పనితీరు గురించి సమగ్రంగా వివరించారు. అనంతరం ఏప్రిల్ రెండవ తారీఖు తో పదవీకాలం ముగియనున్న గ్రామ సర్పంచులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో వీరితోపాటు తిమ్మన పాలెం సర్పంచ్ సాదినేని లక్ష్మీ కుమారి, అనమనమూరు సర్పంచ్ జంపు హరిబాబులతో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,వీఆర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కుర్రవానిపాలెం గ్రామ సర్వతోముఖాభివృద్ధి నా లక్ష్యం

**- మంత్రి గొట్టిపాటి సహకారంతో ప్రగతి పథంలో పయనిస్తున్న కుర్రవానిపాలెం**

**- ప్రముఖ సీనియర్ న్యాయవాది, గ్రామ సర్పంచ్ నాదెండ్ల దశరథ రామయ్య**



**కొరిసపాడు , మార్చి 12, ప్రభాతవార్త**

ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో తన స్వగ్రామమైన కుర్రవాని పాలెం గ్రామాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తూ,సర్వతో ముఖాభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ప్రముఖ సీనియర్ న్యాయవాది, గ్రామ సర్పంచ్ నాదెండ్ల దశరథ రామయ్య తెలియజేశారు. గురువారం కొరిసపాడు మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఆయనను సమావేశం ముగిసిన తర్వాత ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా నాదెండ్ల మాట్లాడుతూ తాను 1983లో టిడిపి అధికారం చేపట్టిన నాటి అద్దంకి తాలూకా టిడిపి పార్టీ బాధ్యునిగా ఉన్నానని అన్నారు . అప్పటినుంచి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్యకు, ఇప్పటి ఎమ్మెల్యే, మంత్రి అయిన గొట్టిపాటి రవికుమార్ కు, ఒక్కొక్కరికి నాలుగుసార్లు ఎలక్షన్స్ అడ్వైజర్ గా పని చేశాను అన్నారు. సుదీర్ఘకాలం న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ నియోజకవర్గ ప్రజలకు వృత్తిపరంగా, రాజకీయంగా అందుబాటులో ఉంటూ తన వంతు సహాయం చేశాను అన్నారు. గత ప్రభుత్వం నుంచి తమ గ్రామానికి మూడున్నర కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టా న్నారు. గ్రామంలో విశాలమైన స్థలంలో సచివాలయ భవనాలను అధునాతనంగా నిర్మించామన్నారు. అందులో నాకంటే ముందు కొన్ని దశాబ్దాల నుంచి సర్పంచులుగా ఉన్న 12 మంది ఫోటోలను గ్రామ అభివృద్ధిలో వారు చేసిన పనులకుగుర్తుగా ఏర్పాటు చేశానన్నారు. ఇక మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో 40 లక్షల రూపాయలు నిధులను బీటీ రోడ్ల నిర్మాణానికై మంజూరు అయ్యేలా కృషి చేశానన్నారు. త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలకై గ్రామంలో మంత్రి గొట్టిపాటి పర్యటన కూడా ఉంటుందన్నారు. ఏదేమైనా తన స్వగ్రామ అభివృద్ధికై తాను నిస్వార్ధంగా పాటుపడతానని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ సాదినేని ప్రశ్నకుమారి,ఎంపీడీవోరాజ్యలక్ష్మి,జడ్పిటిసి తుళ్లూరి వెంకటరమణ, తిమ్మనపాలెం సర్పంచ్ సాధినేని లక్ష్మీ కుమారి, అనమనమూరు సర్పంచ్ జంపు హరిబాబు, టిడిపి నాయకులు సాదినేని మస్తాన్రావులతో పాటు మండలంలోని పలు గ్రామాలు ఎంపీటీసీలు ,సర్పంచులు, మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

# బ్రహ్మాండ నాయకుడికి బ్రహ్మోత్సవం

**- గజారూడుడై నా వెంకటనాధుడు**

**- మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు**

**- అంగరంగ వైభవంగా వెలుగొండ స్వామి తిరునాళ్ళ - పోటెత్తిన భక్తజనం**







**కొనకనమిట్ల, మార్చి 12, ప్రభాతవార్త**

మండలంలోని గార్లదిన్నె పంచాయతీలోని ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన వెలుగొండలో శ్రీ లక్ష్మీ అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి తిరుణాల అత్యంత వైభవంగా గురువారం జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం నుంచి భక్తులు రద్దీ పెరిగింది. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖయలో తిరునాళ్లకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కొండమీద పీట మీద లచ్చమ్మ ఆలయాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి భారీ ఎత్తున క్యూలైన్‌లో భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డిలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.యోగివేమన రెడ్ల,శ్రీకృష్ణ యాదవ, శ్రీకృష్ణదేవరాయ, కాకతీయ కమ్మ, ఆర్యవైశ్య బ్రాహ్మణ, శాలివాహన, అన్న సత్రాలతో పాటు పలు అన్న సత్రాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దాతలు భక్తులకు ఉచితంగా మజ్జిగ, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

### స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల :

మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డిలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆలయ మర్యాదలతో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయించారు.తిరుణాల సందర్బంగా ఆలయ సన్నిధిలో టీడీపీ, వైకాపా పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు తిరుణాల్లో ఎంతో ఆకర్షణగా నిలిచాయి. పాట కచ్చేరీలు, కోలాటం, భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

### పటిష్ట పోలీసు బందోబస్తు :

తిరుణాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొదిలి సీఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది ఎస్సైలు, 180 పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

### ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు :

తిరునాళ్లకు మార్కాపురం, పొదిలి, ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు. కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

# అద్దంకిలో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

**- కార్యాలయంలో కేక్ కటింగ్, జెండా అవిష్కరణ**

**- ఎన్‌టిఆర్ నగర్‌లో వైఎస్ఆర్‌కు ఘన నివాళి**





**అద్దంకి ,మార్చి 12,ప్రభాతవార్త**

పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద ముందుగా జెండాను అవిష్కరించి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అవిర్భావ ఆవశ్యకత, తదితర విషయాలను పలువురు వక్తలు వివరించారు. అనంతరం ర్యాలీగా ఎన్‌టిఆర్ నగర్ వరకు చేరుకుని,వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి అశోక్‌కుమార్‌తోపాటు జ్యోతి హనుమంతరావు, కాకాని రాధకృష్ణమూర్తి, గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి,ప్రభాకరరెడ్డి,రమణ, ఆలకుంత శ్రీనివాసరావు, భవనేశ్వరి, కమర్లపూడి శ్రీనివాసరావు, రఘురామగుప్తా, స్వాతిరెడ్డి, కృష్ణ, బాలు, ఉడత్తు సురేష్, మోటుపల్లి చిన్న, రామకోటి, పలువురు మహిళా నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మిన్నేకల్లు, చవిటిపాలెంలో ఉచిత సైకిళ్ళు పంపిణీ చేసిన హర్షవర్ధన్






**సంతమాగులూరు , మార్చి 12,ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ గురువారం సంతమాగులూరు మండలంలోని చవిటిపాలెం, మిన్నేకళ్ళు గ్రామాలలో 354మందికి ఉచితంగా సైకిళ్ళును పంపిణీచేశారు. ముందుగా చవిటిపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 252మందికి, మిన్నేకల్లు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 102 మందికి ఉచితంగా సైకిళ్ళును హర్షవర్ధన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, విద్యార్థినీ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### నూతన దంపతులకు హర్షవర్ధన్ శుభాకాంక్షలు



**సంతమాగులూరు , మార్చి 12, ప్రభాతవార్త**

మండలంలోని గురేజిపల్లి గ్రామానికి చెందిన భరత్, అలేఖ్యల వివాహం ఇటీవల జరిగింది. వారి గృహానికి వెళ్ళి మంత్రితనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ ఉత్పత్తిలో జీవితకాల రికార్డు సృష్టించిన ఏపీ జెన్కో

**- అధికారులకు మంత్రి ప్రశంసలు**



**అద్దంకి , మార్చి 12, ప్రభాతవార్త**

విద్యుత్ ఉత్పత్తిలో జీవితకాల రికార్డు సృష్టించిన ఏపీ జెన్కో అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. 6101 మెగావాట్లతో జీవితకాల రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించిన ఏపీ జెన్కో రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిపై హర్షం వ్యక్తం చేసిన ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సీఎం చంద్రబాబు నాయుడు సలహాలు, సూచనలతోనే ఈ రికార్డు సాధ్యమైంది ఇంజినీర్లు, అధికారుల అంకితభావం, నైపుణ్యం, కృషితోనే ఈ రికార్డు నమోదైంది వేసవి విద్యుత్ డిమాండ్ అందుకునేందుకు అధిక స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించడం కీలకం గృహ, పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు నిరంతరాయ విద్యుత్ సరఫరాయే ప్రభుత్వ లక్ష్యం భవిష్యత్తు విద్యుత్ డిమాండ్ ను అందుకు నేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రైవేటు వ్యక్తుల నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు వైసీపీ హయంలో ఏపీ జెన్కోని నిర్వీర్యం చేశారు. అడ్డగోలుగా 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం వేశారు, కూటమి ప్రభుత్వం విద్యుత్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ట్రూ డౌన్ చేసింది అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**అద్దంకి , మార్చి 12,ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ, ఆర్ఎస్ఎస్ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అద్దంకి పట్టణంలో స్థానిక బంగ్లారోడ్డులోని అద్దంకి అసెంబ్లి బిజెపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ప్రకాశం జిలా అధ్యక్షులు మేదరమెట్ల హనుమంతురావు, అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, మాట్లాడుతూ మొక్కజొన్న పంట పండించిన రైతులకు గిట్టుబాటు దరకల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాళ్ళు 2400/- రులు రైతులకు దక్కే విధంగా కేంద్రప్రభుత్వ సంస్థలైన నాఫెడ్, రాష్ట్ర సంస్థ అయిన మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా రైతులను తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెం నాయుడు ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు దృష్టికి తీసుకెళ్ళాలని అద్దంకి ప్రాంత రైతుల తరపున విన్నవించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ బిజేపి మాజీ అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, అద్దంకి బిజేపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి మొక్కజొన్న పంట పండించిన రైతులకు ఈ విషయమై సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో జరగబోయే గ్రీవెన్స్ సెల్ కి రైతులతో కలిసి మెమోరాండం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, అద్దంకి అసెంబ్లి మాజీ కన్వీనర్ కొండ్రగుంట శ్రీనివాసరావు, రైతు సోదరులు బ్రహ్మరెడ్డి , నలపనేని శ్రీనివాసరావు, బి.హనుమంతురావు పాల్గొన్నారు.

## 15న గ్రామ ఉద్యోగుల భవనంలో సమావేశం

**అద్దంకి , మార్చి 12, ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని ఆయిల్ మిల్లు రోడ్డులో గల గ్రామోద్యోగుల భవనంలో ఈనెల 15వ తేది ఉదయం 11గంటలకు గ్రామోద్యోగుల సంఘ సమావేశం నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు, హనుమంతరావు, చలమారెడ్డిలు ఒక సయుంక్త ప్రకటనలో తెలిపారు. భవన విషయంలో న్యాయ పోరాటం చేస్తున్న సందర్భంగా ఇటీవల న్యాయ స్థానం నుండి వెలువడిన ఉత్తర్వులపై చర్చించనున్నట్లు, తదుపరి చర్యలకై కార్యచరణ రూపోదించేందుకు ఈ సమావేశంలో చర్చించనున్నట్లు వారు పేర్కొన్నారు.

### పన్నులు సకాలంలో చెల్లించాలి

**- ఎంపీడీఓ జయమణి**

**సింగరాయకొండ, మార్చి12,ప్రభాత వార్త**

సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించా లని ఎంపీడీఓ డి.జయమణి సూచించారు. గురువారం మండలంలోని సోమరాజుపల్లి గ్రామంలో పన్నువసూలు కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా శివిదితి కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున పంచాయతీ పన్నును కరస్పాండెంట్ గీతారాణి చెల్లించారు.ఈ సందర్భంగా పన్ను చెల్లించడం ద్వారా గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమరాజుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు శీలం సుబ్రహ్మణ్యం (చంటి), పంచాయతీ కార్యదర్శి ఎల్. శ్రీనివాసరావు,బిల్ కలెక్టర్ శీను తదితరులు పాల్గొన్నారు.



**దావా సమను**

**అండర్ ఆర్డరు 5 రూల్సు 1&5 ఆఫ్ సి.పి.సి**
**కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్.నెం.161/2019**

గర్రె కృష్ణమూర్తి.....వాది
వర్సెస్
బోగిశెట్టి వెంకటేశ్వర్లు......ప్రతివాది
టు
ప్రతివాది:
బోగిశెట్టి వెంకటేశ్వర్లు
తండ్రి చిన్నయ్య
రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్
కోటగడ్డవారి వీధి,
గిద్దలూరు, మార్కాపురం జిల్లా,

పై నెంబరున వాది దావా పరిహారము కోరి మీపైన దావా దాఖలు వేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తేదీ: 31-03-2026న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై తెల్పుకోనేది. లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించ బడునని తెలుసుకొనేది.

(By Order of the Court)

వాయిదా తేది: 31-03-2026
కనిగిరి
తేది:12-03-2026

ఇట్లు
అబ్దుల్ గఫార్ షేక్
వాదితరపు న్యాయవాది
కనిగిరి, మార్కాపురం జిల్లా

